క్లుప్తంగా

పోక్సో కేసులో ఇద్దరికి రిమాండ్

దామెర: పోక్సో కేసులో ఇద్దరు నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించినట్లు పరకాల రూరల్ సీఐ మల్లేష్ మంగళవారం తెలిపారు. మండలంలోని ముస్త్యాలపల్లి, ఊరుగొండలో ఇటీవల ఇద్దరు బాలికలపై ఇద్దరు యువకులు లైంగిక వేధింపులకు పాల్పడినట్లు తెలిపారు. కాగా పోలీసులు నిందితులను మంగళవారం అరెస్టు చేసి పరకాల కోర్టులో హాజరు పర్చగా, న్యాయమూర్తి నిందితులిద్దరికీ 14 రోజులు రిమాండ్ విధించనట్లు వివరించారు.

మిస్సింగ్ కేసు నమోదు


నేల రాజు

ఐనవోలు: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు అయినట్లు ఎస్సై వంగాల నవీన్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సింగారం గ్రామానికి చెందిన నేల రాజు (26) ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 22వ తేదీన రాజు ఇంటి నుంచి బయటకెళ్లి తిరిగి రాలేదు. రాజు తల్లిదండ్రులు తెలిసిన బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీయగా ఆచూకీ తెలియలేదు. దీంతో మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రాజు తండ్రి గట్టుమల్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. రాజు ఆచూకీ తెలిస్తే 8712685244, 8712685030 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

అన్నదానం గొప్పది



శాయంపేట : అధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. మండల కేంద్రంలోని ఎస్‌బీఐ రోడ్డు, తెలుగు వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని కొనియాడారు. అలాగే నేడు జరుగనున్న వినాయక నిమజ్జనం సందర్భంగా మండల కేంద్రంలోని దేవుని చెరువును ఆయన పరిశీలించారు. చెరువు కట్టకిరువైపుల ఉన్న పొదలను జేసీబీ ద్వారా తొలగించారు. చెరువు కట్టపై లైటింగ్, వినాయకులను నిమజ్జనం చేసేందుకు క్రేన్లను ఏర్పాటు చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, ఉత్సవ కమిటీ సభ్యులు కోట సమ్మయ్య, రమేష్, సుధాకర్, రాజిరెడ్డి, హరికృష్ణ, వినీత్, రాజేష్ ఖన్నా, విఘ్నేష్, వేణు, శ్రీకాంత్, కిషోర్, రాకేష్, అభిషేక్‌రెడ్డి, అభిరాం, విద్యాసాగర్, నవీన్, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

ఓర్వలేక ఆరోపణలు

ఆత్మకూరు: గ్రామ అభివృద్ధిని చూసి ఓర్వలేక స్థానిక ఎంపీటీసీ రజనీకర్‌రెడ్డి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని గుడెప్పాడ్ సర్పంచ్ బీరం శ్రీలత అన్నారు. మండలంలోని గుడెప్పాడ్‌లో మంగళవారం ఆమె మాట్లాడారు. తమపై తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలు నమ్మరని అన్నారు. సర్పంచ్ శ్రీలత వెంట ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

శ్రమదానం

శాయంపేట : మండల కేంద్రంలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల ఏడబ్ల్యూసీ కేంద్రం ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పాల్గొని పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. తల్లులు, బాలింతలు, గర్భిణులు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్ సునితారెడ్డి, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, అంగన్‌వాడీ టీచర్లు, పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్లు, డీహెచ్‌ఈడబ్ల్యూ బృందం సభ్యులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత హిందూ ధర్మ ప్రచారం

కమలాపూర్: మండలంలోని మర్రిపల్లిగూడెంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక హుజూరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం త్రైత సిద్ధాంత హిందూ ధర్మ ప్రచారం నిర్వహించారు. త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం, సాంద్ర సింధు వేదం సారాంశ గ్రంథాలను ప్రచారం చేశారు. రాంబాబు, శ్రీదేవి, వంశీ, తిరుపతి, కుమార్, సతీష్, గోపి, రామస్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను అడ్డుకుంటాం

పరకాల: బురదమయం అవుతున్న రోడ్లను పట్టించుకోని పక్షంలో 2వ వార్డులోని ఎస్సీ కాలనీకి రాకుండా స్థానిక కౌన్సిలర్‌తో పాటు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని అడ్డుకుంటామని చేగువేరా యూత్ సభ్యులు హెచ్చరించారు. బురదమయమైన రోడ్ల వద్ద మంగళవారం నిరసన తెలిపారు. యూత్ అధ్యక్ష, కార్యదర్శులు బొచ్చు అనిల్, బొచ్చు కల్యాణ్, నాగరాజు, యశ్వంత్, అఖిల్, తేజ, సాగర్ ఉన్నారు.


కమలాపూర్ : కేక్ కట్ చేస్తున్న నాయకులు


దామెరలో..


శాయంపేటలో..


నడికూడలో..

ఐలమ్మ జీవితం మహిళలందరికీ స్ఫూర్తిదాయకం

- జిల్లా వ్యాప్తంగా వీరనారి జయంతి
- విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్

ఎల్కతుర్తి: తెలంగాణ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ వీరోచిత పోరాటాన్ని మహిళలందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. మండలంలోని జీల్గులలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని జెడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్‌తో కలిసి మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ వీరోచిత పోరాటం చేశారని, మహిళందరికీ ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఇలాంటి ఎంతో మంది యోధులను ప్రభుత్వం గుర్తించి వారి విగ్రహాలను నెలకొల్పి గౌరవించుకుంటున్నామని చెప్పారు. ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్ పాల్గొన్నారు. అలాగే రజక సఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జెడ్పీటీసీ వంగ రవీందర్, సర్పంచ్‌లు మాడుగుల కొమురయ్య, కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, సాతూరి స్వాతి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కదారి రాజు, లక్ష్మణ్, రమేష్, వెంకటేష్, రాజ్‌కుమార్, కుమారస్వామి, వెంకటరమణ, భద్రయ్య, అయిలయ్య, నాగరాజు, సమ్మయ్య, వెంకటేష్, కార్తీక్, సంతోష్, వెంకటస్వామి, రవీందర్,

కమలాపూర్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతిని రజక సంఘం ఆధ్వర్యంలో కమలాపూర్, మర్రిపల్లి గూడెం గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మర్రిపల్లిగూడెంలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా కార్యదర్శి కోడెపాక రవీందర్, మండల అధ్యక్షుడు మిరుపూరి విజయ్, ఉపాధ్యక్షుడు కొలిపాక శంకర్, మండల కార్యదర్శి వైనాల అయిలయ్య, యూత్ అధ్యక్షుడు కొలిపాక సురేష్, కొత్తకొండ సారయ్య, సతీష్, రావుల కొంరయ్య, ముప్పు కొంరయ్య, ఆవునూరి కొరయ్య, సారంగపాణి, రాజేష్, శ్రీను, దిలీప్, లోకేష్, శివ, నాగరాజు, నితిన్, శేషు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.


ఆత్మకూరులో..


పరకాలలో..

ఆత్మకూరు: తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐలమ్మ పోరాటపటిమను నేటి తరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు వెల్దె సదానందం, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్‌రెడ్డి, మండల కార్యదర్శి బయ్య పైడి, నాయకులు మాలగాం, తోట మల్లేశం, పాయిరాల రాజేందర్, పాదిల సారయ్య, పీసాల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.


ఎల్కతుర్తి : జీల్గుల గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

దామెర: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో చాకలి ఐలమ్మ 128వ జయంతిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో రజక సంఘం నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు మాదారపు రతన్ కుమార్ మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర గొప్పదని అన్నారు. సంఘ సభ్యులు నడిగట్టు నరేష్, మాదారపు ప్రశాంత్, శ్రీకాంత్, శ్రీధర్, లింగమూర్తి, కిషన్, రాము, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శంకర్, ఎంపీడీఓ రవీందర్, ఎంపీటీసీ పోలం కృపాకర్‌రెడ్డి, దళితబంధు చైర్మన్ గరిగె కృష్ణమూర్తి, శంకర్, సదానందం, సాగర్, సాంబయ్య పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

శాయంపేట : పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కీర్తిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐలమ్మ చేసిన పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ ఆమంచ కృష్ణమూర్తి, సర్పంచ్ కందగట్ల రవి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డిలు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని పత్తిపాక గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని రజక సంఘం నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరకాల: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం భూస్వాములు, రజకార్లపై పిడికిలి బిగించి పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని బీఆర్‌ఎస్ నాయకులు కొనియాడారు. పట్టణంలోని అమరధామంలో చాకలి ఐలమ్మ 128వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయ్‌పాల్‌రెడ్డి, మాధారం పీఏసీఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి, కౌన్సిలర్‌లు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నడికూడ: మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఊర రవీందర్‌రావు, ఎంపీటీసీ అప్పం చేరాలు, రజక సంఘం నాయకులతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

పరకాల: గౌడ గీత కార్మికులకు రూ.10లక్షల గౌడ బంధు మంజూరు చేయాలని గౌడ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజుగౌడ్ డిమాండ్ చేశారు. వచ్చే నెల 1వ తేదీన హన్మకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే గౌడ గర్జన వాల్ పోస్టర్‌ను పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. గీత కార్మికులకు రూ.10లక్షల గౌడబంధుతో పాటు వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు గౌడ కులస్తులలో ఒకరికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికులకు ఏలాంటి షరతులు లేకుండా రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ జేఏసీ కో కన్వీనర్ సోల్తీ కిరణ్, డాక్టర్ రజనీకాంత్, చిర్ర మొగిలి, బుర్ర దేవేందర్, బండి సదానందం, మార్క సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

పరకాల: తపాల శాఖ అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరకాల సబ్‌డివిజనల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అనంతరామ్ నాయక్ కోరారు. మంగళవారం పట్టణంలోని హెడ్‌పోస్టాఫీస్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్న తపాల కార్యాలయాల ద్వారా కేంద్ర ప్రభుత్వం పొదుపు పథకాలు రికరింగ్ డిపాజిట్, సేవింగ్ బ్యాంక్ అకౌంట్, సుకన్య సమృద్ధి యోజన, టైం డిపాజిట్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోస్ట్‌మాస్టర్ కూరకుల మొగిళి, పోస్టాఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కమలాపూర్: మండలంలోని ఉప్పల్‌కు చెందిన పోతిరెడ్డి రజిత ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు ఉప్పల్‌కు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాయినేని తిరుపతిరావు మంగళవారం బాధితురాలుని పరామర్శించారు. ఆమెకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్‌రావు, మాజీ జెడ్పీటీసీ మారపెల్లి నవీన్‌కుమార్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు జక్కుల రాజు, నాయకులు ఎర్రబెల్లి శ్రీధర్‌రావు, సయ్యద్ ముజీబ్ హుస్సేన్, శ్రీనివాసరావు, రాంచందర్ ఉన్నారు.

మండల కమిటీ ఎన్నిక

శాయంపేట : కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడిగా సాదు నాగరాజును ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు దుదిపాల బుచ్చిరెడ్డి మంగళవారం తెలిపారు. యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోగిల సుకుమార్, ఉపాధ్యక్షుడిగా మిట్టపల్లి సతీష్, మునుకుంట్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా మునుకుల నరేష్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా వల్లెపు దిలీప్, కార్యదర్శిగా మాదాటి తిరుమలేష్, కోశాధికారిగా లడే నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా మల్సాని తిరుపతిరావు, ఎడ్లె సుమన్, అనంతుల విజయ్, ఒంటేరు శ్రీకాంత్‌ను ఎన్నుకున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

హెచ్‌ఎంకు సన్మానం



ధర్మసాగర్(వేలేరు): మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు కె రాజన్నను అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది మంగళవారం శాలువాతో సన్మానించారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల బదిలీల్లో భాగంగా వేలేరు జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు అదే పాఠశాలలో పదోతరగతి వరకు విద్యనభ్యసించిన వేలేరు గ్రామానికి చెందిన గొరిశెట్టి రాజన్న హెచ్‌ఎంగా బదిలీపై రావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, కవిత, సుమలత, రాధ, సాంబలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

ధర్మసాగర్: ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మండల వైద్యాధికారి గోపినాథ్ సూచించారు. మండల కేంద్రంలోని రెండో ఉపప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో 55 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు ప్రశాంతి, అరుణ, కరుణాకరణ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడి పూజలు

ఆత్మకూరు: ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించాలని కోరుతూ రైతుసమితి కోఆర్డినేటర్, బీఆర్‌ఎస్ మండల నాయకుడు బాషబోయిన సాగర్ మండల కేంద్రంలో మంగళవారం హోమం, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ధర్మారెడ్డి నాయకత్వంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ధర్మారెడ్డి మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని, మంత్రి పదవి కూడా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

డీజేకి అనుమతిలేదు

ధర్మసాగర్: / ఎల్కతుర్తి: / శాయంపేట: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నిమజ్జనంకు వెళుతున్న క్రమంలో డీజే సౌండ్ సిస్టం వినియోగించొద్దని సీఐ శ్రీధర్‌రావు, ఎల్కతుర్తి ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు , శాయంపేట ఎస్సై దేవేందర్ మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో కోరారు. డీజే బాక్సులు వినియోగిస్తే కేసు నమోదు చేసి సౌండ్ సిస్టం సీజ్ చేసి కోర్టుకు అప్పగించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి ఉత్సవాల్లో పాల్గొన్నా, మహిళల పట్ల అమర్యాదగా ప్రవర్తించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దురదృష్టవశాత్తు ఏదైనా సంఘటన జరిగితే వెంటనే 100కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలు సహకరించాలని కోరారు.

పంట రక్షణలో రైతులు మెళకువలు పాటించాలి


దామెరలో పత్తిపంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు


కమలాపూర్: మిర్చిని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ఎల్కతుర్తి :/ కమలాపూర్: ప్రస్తుత పరిస్థితుల్లో వరి, పత్తి పంటలను రక్షించుకునేందుకు రైతులు మెళకువలు పాటించాలని వ్యవసాయ పరిశోధన సంస్థ వరంగల్ శాస్త్రవేత్త డాక్టర్ వి. వెంకన్న సూచించారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని దామెర గ్రామంలో కమలాపూర్ మండలంలోని వంగపల్లి, హసన్‌పర్తి మండలంలోని గంటూర్‌పల్లి, భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ వరంగల్ శాస్త్రవేత్తలు పత్తి, వరి పంటలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త వెంకన్న మాట్లాడారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి పంటల్లో ఆకునల్లి ఉధృతి గమనించామన్నారు. ఆకునల్లి నివారణకు స్పైరోమెసిఫెన్ 1మిల్లీ లీటర్ నీటికి లేదా ప్రొఫార్‌గైట్ 2మిల్లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. పత్తిపంటలో రసంపీల్చు పురుగులు, తామర పురుగుల, తలమాడు తెగుల ఉధృతిని గమనించినట్లు తెలిపారు. దీని నివారణకు సిప్రొనిల్ 2మిల్లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఆల్టర్నేరియా ఆకుమచ్చ తెగులు సోకితే ప్రొపికోన జోల్ 1మిల్లీ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. మిర్చి పంటలో తామర పురుగు బెడద ఉధృతంగా ఉందన్నారు. అలాగే నల్లి ఉధృతి కూడా గమనించడం జరిగిందన్నారు. వీటి నివారణకు నీలిరంగు జిగురు అట్టలు ఎకరానికి 20 అమర్చుకోవాలని రైతులకు సూచించారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్‌లైతే పిప్రోసిల్ 2మిల్లీ, డైసెంథియురాన్ 1.25 గ్రామ్ లేదా స్పైనీటోరమ్ 0.5మిల్లీ గ్రామ్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. శాస్త్రవేత్తలు సంధ్యకిశోర్, రాములు, ఓంప్రకాష్, లక్ష్మారెడ్డి, ఏఓ రాజ్‌కుమార్, ఏఈఓలు వినయ్, కల్యాణి స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

రూ. 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

శాయంపేట : మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న ఇంటి గోడ కూలి మృతి చెందిన ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోడ కూలిన ప్రదేశాన్ని మంగళవారం పరిశీలించారు. 24 గ్రామ పంచాయతీలతో ఉన్న అతిపెద్ద మండలానికి 108 వాహన సదుపాయం లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆపద సమయంలో చికిత్స అందకపోవడంతో గోడకూలిన బాధితులు మృతి చెందారని తెలిపారు. ఇప్పటికైన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి స్పందించి 108 అంబులెన్స్ కేటాయించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు కల్యాణ్, ప్రశాంత్, మండల అధ్యక్షుడు ఇస్మాయిల్, నజీర్, లక్ష్మణ్, రామ్‌చరణ్, రాకుమార్, తిలక్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వేతనాలు పెంచాలి

ధర్మసాగర్: రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అంగన్‌వాడీ కార్యకర్తల వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చిలుక రాఘవులు ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆ సంఘం మండల అధ్యక్షురాలు బొడ్డు వసంత, బేబీరాణి, లత, రాజమ్మ, హెల్పర్లు పాల్గొన్నారు.

సాధికారత కేంద్రం ఎంతో ఉపయోగం

శాయంపేట : గ్రామీణ ప్రాంతంలోని మహిళలకు, పిల్లలకు, దివ్యాంగులకు, వృద్ధులకు మహిళా సాధికారత కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ కల్యాణి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా మహిళా సాధికారత కేంద్రం హనుమకొండలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల మహిళలకు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మహిళలకు ఏ ఇబ్బందులు ఎదురైన టోల్ ఫ్రీ నంబర్ ఉమెన్స్ హెల్ప్‌లైన్ నెంబర్ 181, చైల్డ్‌లైన్ నెంబర్ 1098, ఎల్డర్ లైన్ నెంబర్ 14567లను సంప్రదించాలని తెలిపారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

ధర్మసాగర్: విద్యార్థులు కష్టంతోపాటు ఇష్టపడి చదవినప్పుడే మంచి ర్యాంక్‌లు సాధించవచ్చని జీఈసీఓ సునీత అన్నారు. మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో లర్నింగ్‌కర్వ్ స్వచ్ఛంద సంస్థ వారు 6వ, 7వ తరగతి పిల్లలకు మంగళవారం ఉచితంగా స్కూల్ బ్యాగులు అందించగా ఆమె పాల్గొని మాట్లాడారు. కేజీబీవీ పిల్లల అవసరాన్ని తెలుసుకొని వారిని ప్రోత్సహించేందుకు సామాజిక భావోద్వేగా నైపుణ్యాల శిక్షణ కార్యక్రమంతో పాటుగా పిల్లలకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు ఇతర స్టేషనరీ వస్తువులను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మాధవి, సంస్థ సీనియర్ ప్రోగ్రామ్ అసోసియేట్ తులసి, పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

‘గృహలక్ష్మి’ ప్రొసీడింగ్‌ల అందజేత


ప్రొసీడింగ్‌లను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

ఆత్మకూరు: మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లను మంగళవారం పంపిణీ చేశారు. గృహలక్ష్మి లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పెంచికలపేట సర్పంచ్ కోరె లలిత రమేష్, ఎంపీటీసీ మమత పెద్దాపూర్ సర్పంచ్ కమల, బీఆర్‌ఎస్ మండల ప్రధానకార్యదర్శి కుమారస్వామి, నవీన్, గణేష్, సుధాకర్ పాల్గొన్నారు.

టెక్నికల్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

దామెర: పంచాయతీరాజ్ శాఖలో 13 సంవత్సరాలుగా పనిచేస్తున్న టెక్నికల్ ఉద్యోగులైన ప్రాజెక్టు మేనేజర్‌లు, కంప్యూటర్ ఆపరేటర్‌లు, జూనియర్ అసిస్టెంట్లను క్రమబద్ధీకరించి పేస్కేలు వర్తింపజేయాలని ఎంపీపీ కాగితాల శంకర్‌కు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాయలయ సిబ్బంది మాట్లాడారు. వారం రోజుల్లో తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించని పక్షంలో నిరవధిక సమ్మె చేస్తామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. వినతిపత్రం అందించిన వారిలో సిబ్బంది దాసి రాజు, గుంటి శివ, దండ్రె కరుణాకర్, గడ్డం సాగర్‌తో పాటు సిబ్బంది, తదితరులు ఉన్నారు.